# కాంగ్రెస్‌తో మోసపోకండి


మనూరు : మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు తరలిన నాయకులు

## మంత్రి రోడ్‌షోకు తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

మనూరు, నవంబర్ 24: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీశ్‌రావు రానున్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ నాయకులు తరలి వెళ్లారు. మనూరు మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం నారాయణఖేడ్‌లో రెహమాన్ ఫంక్షన్‌హాల్ నుంచి రాజీవ్‌చౌక్ వరకు జరిగే మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు భారీగా తరలివెళ్లారు.

**రోడ్‌షోకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు**

నాగల్‌గిద్ద, నవంబర్ 24 : మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు నారాయణఖేడ్‌లో శుక్రవారం నిర్వహించిన మంత్రి రోడ్‌షోకు మండలం నుంచి భారీగా బీఆర్‌ఎస్ శ్రేణులు తరిలివెళ్లారు. తరిలిన వారిలో ఎంపీపీ మోతీబాయి రాథోడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షు డు మేత్రి పండరి, జడ్పీటీసీ రాజు రాథోడ్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.


నాగల్‌గిద్ద : ఉట్‌పల్లి నుంచి తరిలివెళ్తున్న బీఆరెస్ శ్రేణులు


కంగ్టి : బాన్సువాడ నుంచి తరలుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


కంగ్టి : నాగూర్(బీ) నుంచి మంత్రి హరీశ్‌రావు రోడ్డుషోకు తరలుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## సీఎం సభాస్థలం పరిశీలన

అందోల్, నవంబర్ 24 : ఈ నెల 27న జోగిపేటలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభ కోసం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. జోగిపేట-డాకూర్ గ్రామాల మధ్య సభా ఏర్పాటుకు అనువైన స్థలంగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ రూపేశ్, సీఐ నాగరాజు, నాయకులు రాహుల్‌కిరణ్, జగన్‌మోహన్‌రెడ్డి, లింగాగౌడ్, వీరభద్రరావు పాల్గొన్నారు.


జోగిపేటలో సీఎం సభాస్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు


హత్నూర : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి


వట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చంటి పద్మావతి

- అభివృద్ధికి పట్టం కట్టండి
- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం
- హ్యాట్రిక్ సాధించనున్న బీఆర్‌ఎస్
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, నవంబర్ 24: ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని అలాంటి వారిపై జాగ్రత్తగా వుండి అభివృద్ధి చేస్తున్న పార్టీకి పట్టం కట్టాలని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం హత్నూర మండలం రొయ్యపల్లి, శేర్ఖాన్‌పల్లి, నాగారం, కొత్తగూడెం, రెయిన్లగూడ, వడ్డెపల్లి, చింతల్‌చెరు, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి వ్యవసాయరంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు గుర్తు చేశారు.

**అడుగడుగునా బ్రహ్మరథం**

మండలంలోని పలుగ్రామాల్లో సునీతాలక్ష్మారెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. గ్రామాల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పట్టి చురుకుగా ప్రచారం నిర్వహించారు. మహిళలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను చైతన్యపరిచారు.

**సమష్టిగా పనిచేద్దాం స్థానికుడిని గెలిపించుకుందాం**

వట్‌పల్లి, నవంబర్ 24: ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా పంపాలని అందోల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పద్మావతి అన్నారు. అందుకు మనమందరం 5రోజులు సమష్టిగా పని చేయాలన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో మమేకమై సంతలో తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. అందరం సమష్టిగా పనిచేసి స్థానిక అభ్యర్థిని గెలిపించుకుందాం అంటూ.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, గెలిచిన తర్వాత అమలు చేయనున్న పథకాలను వివరించారు.

**బీఆర్‌ఎస్‌తోనే సుభిక్ష పాలన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

నిజాంపేట్, నవంబర్24: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సుభిక్ష పాలన సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.


అందోల్ : అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు


నిజాంపేట : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి నృత్యం చేస్తూ స్వాగతం పలుకుతున్న కొత్తపల్లి గ్రామస్తులు


పుల్కల్ : ప్రచారంలో భాగంగా కారుకే ఓటేయాలని కోరుతున్న నాయకులు


హత్నూర : ఐటీఐ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


హత్నూర : కాసాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు